# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-01-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **రహదారుల నిర్మాణానికి ఒక వెయ్యి 80 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి తెలిపారు.**

**2.** **రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.**

**3.** **ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌ను నిర్మించేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామని డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు.**

**4.** **శ్రీహరికోట నుంచి 100వ ఉపగ్రహాన్ని రేపు ప్రయోగించనున్నామని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ వెల్లడించారు.**

**5.** **సౌర విద్యుత్తు పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యుత్తు బిల్లులు తగ్గించుకునేందుకు ఉపయోగపడుతుందని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చెప్పారు.**

==========================

గుంటూరులో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి మూడవ రైల్వే పై వంతెనను నిర్మించనున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఢిల్లీలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుంటూరు-నల్లపాడు మధ్య నిర్మించే ఈ వంతెన పెదపలకలూరు, పుల్లడిగుంట్ల, పేరేచర్లను కలపడానికి వీలవుతుందన్నారు. 41 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు దక్షిణ మధ్య రైల్వే ఆమోదం తెలిపిందని చెప్పారు. మరో మూడు వారాల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని.. మూడేళ్లలోగా పై వంతెన నిర్మాణం పూర్తిచేస్తామని కేంద్రమంత్రి వివరించారు.

--------------------------

రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి ఒక వెయ్యి 80 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఏలూరులో నిన్న మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ... ఫిబ్రవరి నాటికి గుంతలు లేని రహదారులను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 21 వేల 220 కిలో మీటర్ల మేర రోడ్లపై గుంతలను మరమ్మతు చేశామని చెప్పారు. 10 వేల 200 కి.మీ. మేర రహదారులను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ .. 34 సెకన్లు

---------------------------

స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కింద బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన యూనిట్లను త్వరితగతిన ప్రారంభించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆమె నిన్న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరినందున రాబోయే రెండు నెలల్లో లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు, ఇతర మౌలిక అవసరాలు అందేలా చూడాలని మంత్రి సూచించారు.

---------------------------

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నిన్న మంత్రి మాట్లాడుతూ పెట్టుబడుల కోసం నిర్వహించిన ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ ..24 సెకన్లు

---------------------------

గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులను పోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా , అద్దంకిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8,9వ తరగతులలో చదువుతున్న బాలికలకు ఉచితంగా సైకిళ్లను నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మిగిలిన వారితో చదువులో పోటీ పడాలని ఆకాంక్షించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో త్వరలో మరో 40 మంది ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని వివరించారు.

---------------------------

సౌర విద్యుత్తు పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యుత్తు బిల్లులు తగ్గించుకునేందుకు ఉపయోగపడుతుందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మిశతో కలిసి ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ పాత్రికేయులతో మాట్లాడుతూ..

వాయిస్ ...25 సెకన్లు

---------------------------

వాహనదారులు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు కోరారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి హెల్మెట్ అవగాహనా ర్యాలీని ఆయన ఈరోజు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. భద్రతా నియమాలను పాటించడం ద్వారా

రహదారి ప్రమాదాలను నివారించగలమని తెలిపారు.

---------------------------

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ–ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ఈరోజు దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, 2025లో మొదటి ఉపగహాన్ని ప్రయోగించనున్నామని చెప్పారు. రేపు శ్రీహరి కోట నుంచి రెండవ జనరేషన్ న్యావిగేషన్ శాటిలైట్ ను జీఎస్ఎల్వి 15 ఎన్విఎస్–2 ప్రయోగించనున్నామన్నారు. ఈ ప్రయోగంతో 100 లాంచ్‌లు ఇస్రో పూర్తి చేసుకోనుందని నారాయణన్ తెలియజేస్తూ,

వాయిస్..29 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ ను నిర్మించేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు. శ్రీకాకుళంలో ఆయన ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ఈగల్ సంస్థను ఏర్పాటు చేసి మత్తుపదార్థాల వినియోగాన్ని నియంత్రిస్తున్నామని వివరించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిజిపి తెలియజేస్తూ

వాయిస్ ...30 సెకన్లు

---------------------------

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు,.లాల్, బాల్, పాల్ త్రయంలో ఒకరుగా పేరు తెచ్చుకున్న లాలా లజపతి రాయ్ జయంతి ఈరోజు. ఈ సందర్భంగా దేశానికి ఆ మహనీయులు చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు. 1865వ సంవత్సరం జనవరి 28వ తేదీన పంజాబ్ రాష్ట్రం దుడికే గ్రామంలో జన్మించిన ఆయన.. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా పోరాడిన యోధుల్లో ఒకరుగా నిలిచారు. స్వాతంత్ర్య సమర యోధులు బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ తో కలిసి లాలా లజపతి రాయ్ ఆ మహోద్యమంలో యావత్ జాతిని కదిలించారు. దీంతో వారు ముగ్గురికీ “లాల్, బాల్, పాల్” అన్న పేరు వచ్చింది.

=====================